

హైదరాబాద్ వార్త

# నాలాలపై హైడ్రా ఫోకస్

**-నాలుగు నెలలపాటు స్పెషల్ డ్రైవ్**
**-ముంపు ప్రాంతాలు, నాలా పరిసరాల్లో సర్వే**
**-అక్రమ నిర్మాణామని తేలితే కూల్చివేసేలా చర్యలు**
**-పేదల ఇండ్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే యోచన**



**హైదరాబాద్, జూన్ 6,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వానాకాలం నేపథ్యంలో ముంపు నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. నగరంలోని నాలాల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు. నగరంలో నాలాల పరిస్థితిపై సమగ్ర నివేదికలు తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. మహానగరంలో వానాకాలం ముంగిట, జలమయమయ్యే ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అందుకు నాలాలపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపట్టినట్లు వెల్లడించారు. రాబోయే నాలుగు నెలల పాటు ఈ అంశంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని ప్రకటించారు. కాగా ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగి.. ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈసమస్యకు ప్రధాన కారణం సహజ నీటి ప్రవాహ మార్గాలైన నాలాల అక్రమ ఆక్రమణలే.. కావున నాలాల కబ్జాలపై హైడ్రా అత్యంత పటిష్టంగా వ్యవహరిస్తుందని.. అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.అలాగే పేదల నివాసాలకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

**ఫిర్యాదుల ఆధారంగా..**

రసూల్‌పురా నాలాపై ఇప్పటికే అక్రమ నిర్మాణాలను విజయవంతంగా తొలగించినట్లు రంగనాథ్ తెలిపారు. జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, ఎస్‌ఎన్‌డీపీ (స్పెషల్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) ప్రాజెక్ట్ అధికారులతో పాటు కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన జరిపారు. ఈపర్యటనల్లో హస్మత్‌పేట, పికెట్ నాలాలను నిశితంగా పరిశీలించారు. ప్యాట్నీ వద్ద 17 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన నాలా..దాదాపు 150 మీటర్ల పొడవునా కేవలం ఆరు నుంచి ఏడు మీటర్లకే కుంచించుకుపోయిందని గుర్తించారు. దీనివల్ల మహేంద్ర హిల్స్, పికెట్, జేబీఎస్, బాలంరాయ్, విమాన్‌నగర్ వంటి ప్రాంతాలు ప్రతి వర్షాకాలంలోనూ ముంపునకు గురవుతున్నాయని స్థానికులు పాత ఛాయాచిత్రాలను చూపిస్తూ వివరించారు. అలాగే చికోటీ గార్డెన్స్, ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద కూడా ఇదే విధమైన దుస్థితిని గమనించారు. అక్కడ 6 మీటర్ల వెడల్పు ఉన్న వరద కాలువ కొన్ని చోట్ల 4.5 మీటర్ల మేర ఆక్రమణకు గురైందని.. మరికొన్ని చోట్ల నాలాను ఇష్టానుసారం మళ్లించారని స్థానికులు ఫిర్యాదు చేశారు. కేవలం 5 సెంటీమీటర్ల వర్షానికే అపార్ట్‌మెంట్లు, గృహాలు జలమయం అవుతున్న ఫోటోలను చూపించి కబ్జాలను తొలగించాలని కోరారు. దీనిపై వేగంగా స్పందించిన హైడ్రా బృందం, ప్యాట్నీ వద్ద నాలాపై నిర్మించిన వాణిజ్య కట్టడాలను కూల్చివేతలు ప్రారంభించింది. 70 అడుగుల విస్తీర్ణంలో ఉండాల్సిన నాలా, ఆక్రమణల కారణంగా 15 నుంచి 18 అడుగులకు తగ్గిపోయిన చోట్ల హైడ్రా చర్యలు చేపట్టింది. పాయిగ కాలనీ, ప్యాట్నీ కాంపౌండ్, విమాన నగర్, బీహెచ్‌ఈఎల్ కాలనీ, ఇందిరమ్మ నగర్ వంటి దశాబ్దాలుగా ముంపు సమస్యతో సతమతమవుతున్న ప్రాంతాలకు ఈ తాజా చర్యలు ఎంతో ఊరటనిచ్చాయి. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులకు మోక్షం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేస్తూ, కోర్టు కేసులున్నాయంటూ కాలయాపన చేయకుండా హైడ్రా చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆక్రమణలు పునరావృతం కాకుండా నాలాకు ఇరువైపులా హద్దులు నిర్ణయించి, పటిష్టమైన ప్రహరీలు నిర్మించాలని కంటోన్మెంట్ అధికారులు నిర్ణయించారు. జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కూల్చివేత పనులను పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు సహకరిస్తున్నారు. నగరంలో నాలా పరిస్థితిపై కిర్లాస్కర్ కమిటీ, వోయంట్స్ కమిటీ నివేదికలతో పాటు, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్‌ఆర్‌ఎస్‌సి శాటిలైట్ చిత్రాలను పరిశీలించి సమగ్ర చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు.

### నాలాకు ఆనుకొని ఉన్న అక్రమ నిర్మాణాల కూల్చవేత

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ప్రాంతంలో ఓపెన్నాలా ఆక్రమణలపై హైడా కొరడా ఝుళిపించింది. ప్యాట్నీనగర్, పైగా కాలనీల్లో ఓపెన్నాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను శుక్రవారం కంటోన్మెంట్ సిబ్బందితో కలిసి కూల్చివేయించారు. నాలా ఆక్రమణకు గురైందంటూ పైగా కాలనీ, విమాన్ నగర్ కాలనీ, అవంతి కాలనీ, బీహెచ్‌ఎల్ కాలనీ, మార్గదర్శి కాలనీల వాసులు ఇటీవల హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం ప్యాట్నీ నగర్ నాలాను సందర్శించారు. ఈ సందర్భంగా నాలాను ఆక్రమించి చేపట్టిన పలు నిర్మాణాలను గుర్తించిన ఆయన వాటిని కూల్చివేయాలని హైడ్రా సిబ్బందితో పాటు కంటోన్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుంచే ప్యాట్నీనగర్ వద్ద నాలాను ఆక్రమించి నిర్మించిన భవనాల కూల్చివేతలను చేపట్టారు. ఈ పనులను కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ పర్యవేక్షించారు.

# బక్రీద్‌కు పటిష్టమైన భద్రత

**-నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్**
**-పాతబస్తీలో జోరుగా పొట్టేళ్లు,మేకలు అమ్మకాలు**



పలు రకాల పొట్టేళ్లు, మేకలు, గొర్రెలు



చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

**చార్మినార్,జూన్ 6 ప్రభాతవార్త :** బక్రీద్ పండుగ సందర్భంగా పాతబస్తీలోని పలు ప్రాంతాలలో వ్యాపారులు టెంట్‌లు ఏర్పాటు చేసి పొట్టేళ్లు,గొర్రెలు మేకలను విక్రయిస్తున్నారు. మేకలు,పొట్టేళ్ల ధరలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విపరీతంగా పెరిగి పోయాయి. పాత బబస్తీలోని కిల్వత్ మైదానం,శాలిబండ, కిషన్ బాగ్, తాడ్‌బన్, బార్కస్, నయాపూల్, భవానీనగర్, తీగలకుంట, తాడ్‌బన్,సంతోష్ నగర్‌తో పాటు పలు ప్రాంతాలలో బక్రీద్ సందర్బంగా పొట్టేళ్లు, మేకలు.గొర్రెల విక్రయాలు జరుగుతున్నాయి. ఏడవ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకోనున్నారు.కొనుగోలు చేయటానికి ఒక్క రోజు ఉండటంతో ముస్లింలు మేకలు,పొట్టేళ్లు,గొర్రెలను కొనుగోలు చేశారు.చార్మినార్ సమీపంలోని కిల్వత్ మైదానంలో ప్రత్యేకంగా టెంట్‌లు వేసి వ్యాపారులు అమ్ముతున్నారు.గతసంవత్సరం కంటే ఈ ఏడాది ధరలు విపరీతంగా పెరిగి పోయాయి.10 వేల రూపాయలు నుంచి యాభై వేల రూపాయలు వరకు ధరలు పలుకు తున్నాయి.కాగా పొట్టేళ్లకు మంచి గిరాకి ఉంది.రాజస్థాన్‌లోని మాల్వా,భోపాల్‌లోని కోట,కాశ్మీర్ ప్రాంతాలకు చెందిన మేకలు,పొట్టేళ్లను కొనుగోలు చేయటంతో వీటికి డిమాండ్ పెరిగింది.తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన మేకలు,గొర్రెల అమ్మకాలు కూడ పాతబస్తీలో జోరుగా జరుగుతున్నాయి. కాగా బక్రీద్ పండుగ సందర్బంగా శనివారం చారిత్రక మక్కామసీదు,బహదూర్‌పుర శివారులోని చారిత్రక మీరాలం ఈద్గాలో వేలాది మంది ముస్లిం సోదరులు ప్రార్ధనలు నిర్వహించనున్నారు. దక్షిణ మండలం పోలీసులు పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.పాతనగరంలోని ముస్లింలు బక్రీద్ పండుగ సందర్బంగా పలు రకాల సరుకులు,వస్తువులు ఖరీదు చేయటంతో షాపులు,దుకాణాలు రద్దీగా కనిపించాయి.

**పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్**

బక్రీద్ పండుగ సందర్బగా హైదరాబాద్ పోలీషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ తెలిపారు నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ శుక్రవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఎంజె బ్రిడ్జి,హాసన్ నగర్, బండ్లగూడ,జియాగూడలోని సమర్ధి కామధేను గోశాలతో పాటు పలు ప్రాంతాలను సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేశారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి పరిస్థితులను అడిగితెలుసుకున్నారు.చెక్ పోస్టులు వద్ద అధికారులు,పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజలు కూడ పోలీసులకు తమ సహకారాన్ని అందించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి స్నేహ్ మెహ్రా,సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్య కుమార్,డిసిపి సౌత్ వెస్ట్ చంద్రమోహన్,ట్రాఫిక్ డిసిపి ఆర్. వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.కాగా బక్రీద్ సందర్బంగా పాతబస్తీలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండ వాహనాలను వేరే ప్రాంతాలు మీదుగా మళ్లిస్తున్నారు.

## శివాజీ పోరాటం వల్లనే సనాతన ధర్మం నిలబడింది

**- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



కోకాపేట్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు.

**నార్సింగి, జూన్ 6 ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ పోరాటాల వల్లనే భారతదేశంలో సనాతన ధర్మం నిలబడిందని, ఆయన ఆశయ సాధనకు నేటి యువతరం నడుం బిగించాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోకాపేట్‌లో భారీ శివాజీ విగ్రహాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముంగి జైపాల్‌రెడ్డిలతో కలిసి విశ్వేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. కోకాపేట్ మొత్తం జైభవానీ... వీర శివాజీ... నినాదాలతో దద్దరిల్లిపోయింది. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎవరి ధర్మాలను వారు శ్రద్దగా ఆచరించాలని, ఇతర ధర్మాలను గౌరవించాలని సూచించారు. జిజియాభాయి ఉగ్గుపాలతో శివాజీకి దేశభక్తి, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవభావం, పరాయి స్త్రీలను సోదరిలవలే చూడాలన్న మంచి లక్షణాలను ఒంటబట్టించిందన్నారు. దీంతో నరనరాన దేశంపట్ల ప్రేమను నింపుకున్న శివాజీ నూనూగు మీసాల వయసులోనే ప్రైవేటు సైన్యంను ఏర్పాటు చేసుకొని, ఆనాటి మొఘలాయి పాలకులపై తిరుగుబాటు చేశాడని, అనేక కోటలను జయంచి శత్రువులతో సైతం శభాష్ అనిపించుకున్నారని వివరించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించేందుకు ప్రతీక్షణం సిద్దపడ్డాడని తెలిపారు. తన కుమారుడైన శంభాజీకి సైతం దేశంపట్ల ప్రేమను ఒంటబట్టించాడని గుర్తు చేశారు. అన్ని ఉత్తమ లక్షణాలను ఒంటబట్టించుకున్న శివాజీలాంటి బిడ్డలు ప్రతీ ఇంట్లో పుట్టాలని, ప్రతీ తల్లి తన బిడ్డను శివాజీ చరిత్ర చెబుతూ పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, తలారి మల్లేష్ ముదిరాజ్, ఆర్.నర్సిహ్మా, కె.అశోక్ యాదవ్, మ్యాగని హరిశంకర్, మాజీ కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ గణేష్ కర్ర పూజలో పాల్గొన్న నగర్ మేయర్ విజయలక్ష్మీ, మాజీ మంత్రి దానంనాగేందర్, ఎంపీ అనీల్ కుమార్ తదితరులు

## అంగరంగ వైభవంగా శ్రీవారి రథోత్సవం



ఈటల రాజేందర్‌కు శ్రీవారి జ్ఞాపికను అందజేస్తున్న త్రినాథ్‌బాబు

**సైఫాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** లిబర్టి వద్దగల టిటిడి బాలాజీ భవన్‌లోగల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి రథోత్సవం కన్నుల పండువగా అంగరంగ వైభవంగా పుర వీధుల్లో జరిగింది. ఈ రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొనగ, రథాన్ని లాగడానికి వందలాది మంది భక్తులు పోటి పడ్డారు. స్వామివారికి రోజువారి పూజా కార్యక్రమాలతోపాటు సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాత్రి 8 గంటలకు అశ్వ వాహనంపై శ్రీవారి ఊరేగింపు జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు దేవాలయంలో శ్రీవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణతోపాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అన్న ప్రసాద వితరణ జరిగింది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హిమాయత్‌నగర్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ తదితరులు శ్రీవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వారికి వేద పండితులు అశీస్సులు అందజేశారు.అనంతరం వారిని బ్రహ్మోత్సవాల దోనర్ త్రినాథబాబు ఘనంగా సత్కరించి శ్రీవారి జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా టిటిడి ఎఈవోయు.రమేష్, ప్రతినిధులు శ్రీనివాసప్రభు, శ్రీనివాసమణికంఠ, నిరజా,లక్ష్మీపతి, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ప్రతినిధి హరినాథ్, శ్రీవారి సేవలకు, త్రినాథ్‌బాబు సేవకులు, బాలాజీ భవన్ భక్తుల సొసైటీ అధ్యక్షుడు కృష్ణాంరాజు, ప్రతినిధి వాసు, దేవాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు భక్తులకు విశేషమైన సేవలు అందిం చారు. వైదిక కార్యక్రమాలు టి.కృష్ణామాచార్యులు కంకణబట్టర్ ఆధ్వ ర్యంలో అజయ్‌స్వామి, శ్రావణకుమార్‌స్వామి, వేదపండితులు, అర్చ కులు నిర్వహించారు.

## ఎంసిఇఎంఇని సందర్శించిన రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్



డ్రోన్ విభాగాన్ని పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి

**అల్వాల్, జూన్ 6 ప్రభాతవార్త:** సికింద్రబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన మిలటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ కళాశాలను కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ శుక్రవారం సందర్శించారు. కళాశాలలోని శిక్షణా పద్దతులు, ఆవిష్కరణలకు సంబంధించిన విభాగాలను పరిశీలించారు. ఎంసిఇఎంఇ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్షనే విభాగం పని తీరుకు సంబంధించి మంత్రికి అవగాహన కల్పించారు. డ్రోన్ ట్రైనింగ్ ల్యాబ్, యాంటీ డ్రోన్ సిస్టం తదితర అంశాలుపై సైనికాధికారులుతో చర్చించారు. కామికాజీ డ్రోన్ దాడులు నుంచి రక్షించుకునే విధానాన్ని మరింత ఆధునీకరించాలని కోరారు. ఆత్మనిర్భర్ భారత్‌పై దృష్టి కేంద్రీకరించాలని కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తునందని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ నుంచి నేర్చుకున్న పాఠాలను గుర్తించి సైనిక దళాలు మరింత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం తన పర్యటనకు గుర్తుగా విభాగంలో ఆయన మొక్కను నాటారు.

## కేబుల్‌బ్రిడ్జిపై దగ్ధమైన కారు..

**శేరిలింగంపల్లి,జూన్ 6 ప్రభాతవార్త :** కేబుల్ బ్రిడ్జిపై ఓ కారు దగ్ధమైన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తీగల వంతెనపై ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది కారులో మంటలను అదుపుచేశారు. ఏలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా ఏపి 09 సిఏ1878 నంబరు గల కారు జూబ్లీహిల్స్ నుంచి ఇనార్బిట్ మాల్ వైపు వెళుతుండగా కేబుల్ బ్రిడ్జివద్దకు రాగానే కారులో అకస్మికంగా మంటలు చెలరేగటంతో కారు దగ్ధమైందని, సదరు కారు మియాపూర్ కు చెందిన పి.శ్రీరాం రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిరంతర అద్భుత సాహితీమూర్తి ఆచార్య ఎస్వీరామారావు

**-శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్**



ఆచార్య ఎస్వీరామారావును ఘనంగా సత్కరిస్తున్న కొలకలూరిఇనాక్, పద్మనాభరావు, సురేష్‌చంద్ర, ఫణీంద్ర, గౌరీశంకర్, నరసింహాచార్య, దత్తాత్రేయశర్మ తదితర అతిథులు

**నాంపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** ఆచార్య ఎస్.వి.రామారావు నిరంతర అద్భుత సాహితీమూర్తి, అక్షర తపస్వి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. విమర్శ అనేటటువంటిది లేనిరోజుల్లో విశ్వవిద్యాలయాల్లో విమర్శ ప్రక్రియను ప్రారంభించారని, అధ్యాపకుడుగా సౌమనస్యం, సుందర భావజాలం, భావ యుక్తం, మంచితనం, ప్రేమ మమకారాలు, చైతన్యం ఆయనల్లో ఉన్నాయన్నారు. విద్యార్థిని ప్రేమించే గొప్పవ్యక్తిత్వం ఉన్న ఏకైకవ్యక్తి ఎస్వీరామారావు అని స్పష్టం చేశారు. సాహిత్యం అధ్యాపక ధర్మంలో, ఆలోచన. పరిశోధన నిర్విరామ తపస్సుచేస్తున్న ఎస్వీ 85వ జన్మదిన మహోత్సవం విద్యార్థులంతా కలిసిచేయడం గొప్పవిశేషమన్నారు. 1924 తర్వాత 2000దాకా తెలుగుసాహిత్యంలో వచ్చిన రచయితలందర్నీ పరిచేయాలన్న ఆయన ప్రయత్నం అనితరసాధ్యమని, నిజానికి విశ్వవిద్యాలయాలవంటివి చేయాల్సిన పని ఇదన్నారు. సాహిత్యానికి క్రమబద్ధ చైతన్యమిస్తున్న నిష్ఠాతుడైన పండితుడు, సౌజన్యమూర్తి ఎస్వీ రామారావు అని ఇనాక్ ప్రశంసించారు. ఆయన రచించిన ఈ పుస్తకాలు తెలుగు సాహిత్యానికి, తెలుగువారికి, జీవనవిధానానికి గొప్పగౌరవాన్ని తెచ్చిపెడుతున్నాయని కొనియాడారు.ఉత్తమ సాహిత్య విమర్శకుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ సీనియర్ ఆచార్యుడు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, డీన్ ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ వంటి వివిధ అత్యున్నత హోదాల్లో విధులు నిర్వహించడమే కాకుండా పలు విమర్శ గ్రంథకర్త, తెలుగు భాషా చరిత్ర గ్రంథకర్తగా చిరపరిచితులైన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య ఎస్.వి.రామారావు 85వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో శతజయంతి సాహితీమూర్తులు, విమర్శనారామం ఆచార్య ఎస్వీ రామారావు సమగ్ర సాహిత్య సమాలోచన గ్రంథాల ఆవిష్కరణ దత్తాత్రేయశర్మ, డా. లలితావాణి, సాధన నరసింహాచార్య, డా. ఆచార్య ఫణీంద్రల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ శతజయంతి (సాహితీమూర్తులు) గ్రంథాన్ని; సభాధ్యక్షుడు దూరదర్శన్ మాజీ సంచాలకుడు డా. ఆర్.అనంతపద్మనాభరావు విమర్శనారామం (ఆచార్య ఎస్వీ రామారావు-సమగ్ర సాహిత్య సమాలోచన) గ్రంథాలను విశిష్ట అతిథులు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, సురేష్‌చంద్రశర్మ, ఆచార్య సాగి కమలాకర శర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ఎస్వీరామారావును ఘనంగా సత్కరించారు. అనంతరపద్మనాభరావు అధ్యక్షోపన్యాసంలో 85ఏళ్లయినా నిరంతర సాహితీ శ్రామికుడని, పుస్తకాలు వ్రాస్తూనే ఉన్నారని అన్నారు. డా. ఆచార్య ఫణీంద్ర శతజయంతి; ఆచార్య టి.గౌరీశంకర్ విమర్శనారామం గ్రంథాల సమీక్ష కావించారు. చివరిగా 30 మంది ప్రముఖ సాహిత్య, సాంస్కృతిక సంస్థల సారథులకు ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. సభకుముందు గోలకొండ సాహితీ వైభవం సాహిత్యరూపకం ప్రదర్శింపబడి అధికసంఖ్యలో హాజరైన సాహితీమూర్తులు, ఔత్సాహిక ప్రేక్షకుల ప్రశంసలందుకుంది.

## ఉద్రిక్తతలకు దారితీసిన జిహెచ్‌ఎంసి కూల్చివేతలు

**-అన్యాయమంటూ అడ్డుకున్న బిజెపి నేతలు**
**-కార్పొరేటర్ జోక్యంతో ఆగిన కూల్చివేతలు**



వివరాలు సేకరిస్తున్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి లోని బాపునగర్ వద్ద మున్సిపల్ మార్కెట్, కృష్ణ పత్రిక భవనాలను జిహెచ్‌ఎంసి అధికారులు శుక్రవారం చేపట్టదలచిన కూల్చివేతల పర్వం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ భవనాలను కూల్చివేతలను చేపట్టడం అన్యాయమని, తాను ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకుంటామని కార్పొరేటర్ జోక్యం చేసుకోవడంతో కూల్చివేతలు ఆగిపోయాయి. ప్రస్తుతం కూల్చివేయదలచిన బాపూనగర్ మున్సిపల్ మార్కెట్, కృష్ణపత్రిక భవనాల స్థానంలో కమ్యూనిటీ హాల్ నిర్మించి బస్తీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో మాట్లాడుతానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కాగా శుక్రవారం బాపూనగర్ బస్తీలో కూల్చివేతలు చేపడుతున్నారంటూ సమాచారం అందుకున్న కార్పొరేటర్ సూచనల మేరకు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ స్థానిక బిజెపి నేతలతో అక్కడికి చేరుకుని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్) సుదర్శన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్ఫూర్తితో మాట్లాడారు. కార్పొరేటర్ చేరుకున్న వెంటనే మార్కెట్ కమిటీ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు అక్కడికి చేరుకుని కూలల్చివేతలపై వివరించే ప్రయత్నం చేశారు. పూర్తి సమాచారం సేకరించిన కార్పొరేటర్ మాట్లాడుతూ తాను ఉన్నతాధికారులతో సంప్రదింపులు ఒక ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకునేంతవరకు ఎటువంటి కూల్చివేతల చర్యలకు ఉపక్రమించకూడదని తేల్చిచెప్పారు. వారం రోజుల గడువులో కమిటీ సభ్యులు,బస్తి వాసులు అధికారులతో చర్చలు జరిపిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అన్నారు.అంతవరకు కూల్చివేతలు ఆపాలని సూచించారు. బాపు నగర్ బస్తి వాసులు, కృష్ణ పత్రిక భవనం స్థానంలో కమ్యూనిటీ హాలు నిర్మించి ఇవ్వాలని చేసి విజ్ఞప్తి మేరకు, త్వరలో కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి గారికి సమస్యను వివరించి వారి చొరవతో అధికారులతో సమీక్షించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం పై తప్పక చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ బస్తి వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ జిహెచ్‌ఎంసి సుదర్శన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్ఫూర్తి,టౌన్ ప్లానింగ్ సిబ్బంది,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**సైఫాబాద్, జూన్ 6 (ప్రభాతవార్త):** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకరుడే ముమ్మాటికి తెలంగాణ జాతిపిత అని తెలంగాణ విశ్వబ్రహ్మణ/విశ్వకర్మ సంఘం స్పష్టం చేసింది. జయశంకర్‌ను రాష్ట్ర ప్రభుత్వం జాతిపితగా ప్రకటించి, తక్షణమే జీవోను విడుదల చేయాలని సంఘం నాయకులు కోరారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన సేవలను గుర్తించి తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పైన ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశ్వబ్రాహణ కార్పోరేషన్‌కు పాలకమండలి నియమించి, 1000 కోట్లు నిధులను కేటాయించాలని కోరారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరగకుండా బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న లింగమూర్తి

**సైఫాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా దాన్వాడ గ్రామంలో ఈథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విఘాతం కలిగించి, స్థానికులకు ఉద్యోగాలు రాకుండా కొంత మంది బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని బిసి సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ప్రతినిధులు ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులుగాని, ఇతరులు గాని ఫ్యాక్టరీ నిర్మాణం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే తాము సహించేది లేదని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిర్మాణంకు తాము పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని వారు తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం సౌత్ ఇండియా కార్యదర్శులు వంశీ లింగమూర్తి, కె.కొండయ్య, నాయకులు జి.అనిల్, బి.సోమశేఖర్ తదితరులు మాట్లాడుతూ ఈథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని అనుమతులు ఉన్నాయని, కాగా ప్రస్తుతం బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడటం అన్యాయమన్నారు. ఈ వ్యవహారం కేవలం బిసిల అభివృద్ధిని అడ్డుకోవడమేనని, ఓబిసి నాయకులు తమ కష్టంతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న తరుణంలో వారి రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేలా రాజకీయ కుట్రలు చేయడం దారుణమన్నారు. ఇది కేవలం ఒక్క పరిశ్రమను అడ్డుకోవడంమే కాదని, ఓబిసి వర్గాలకు వ్యతిరేకంగా జరుగుతున్న వివక్ష, కుట్ర అని వారు ఆరోపించారు. ఈథనాల్ నిర్మాణం కోసం అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు.

## స్వరనీరాజనంతో పద్మవిభూషణ్ ఎస్పీబాలు 79వ జయంతోత్సవం



ఎస్పీ 79జయంతికి స్వరనీరాజనం కావిస్తున్న వర్ధమాన గాయకులు

**నాంపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** విశ్వవిఖ్యాత గానగంధర్వుడు, పద్మవిభూషణ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం 79వ జయంత్యుత్సవం బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో ప్రముఖ వర్ధమాన గాయకులు స్వరనీరాజనంతో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ప్రఖ్యాత ఎస్.పి.బాలు సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు గోవింద్ ఆచార్య, చెన్ను హరేరాము నిర్వహణలో 8గంటలపాటు నిర్విరామ సుమధుర ఆణిముత్యాల్లాంటి ఎస్పీ ఆలపించిన సినీగీతాలను కృష్ణ అనుదీప్, సాహితి, సింహ, కృష్ణచైతన్య, గాయత్రి, శృతి, శ్రీదేవి, శ్రీదీప్, జయంత్ తదితర 30మంది సినీ నేపథ్యగాయకులు వీనులవిందుగా పాడి ఆహుతులను మైమరపించి సంగీతలోకంలో విహరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సినీనటులు సమీర్, హర్షవర్ధన్, ఉత్తేజ్, దేవిడ్‌రాజు, ఎంఎస్‌రావు, సురేష్, సాయికార్తీక్, గొర్తి చంద్రశేఖర్, గోవింద్ ఆచార్య, రాము తదితరులతో కలిసి ఎస్పీ చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించారు. చివరిగా ఎస్పీ 79వ జయంతికి స్వరనీరాజనం కావించిన గాయకులను ఘనంగా సత్కరించి అభినందించారు.

## మహబూబ్ కాలేజీ ఆక్రమణకు కుట్ర

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్తః**
దశాబ్దాల చరిత్ర గల (మహబూబ్ కాలేజీ) స్వామి వివేకానంద కాలేజీని(ఎస్వీఐటి)కొంతమంది ప్రయివేట్ శక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని మహబూబ్ కాలేజ్ మెంబర్ పండరీ ఆరోపించారు. కేవీకే రావ్ అనే వ్యక్తి గతంలో ఎడ్యుకేషన్ లైసెన్స్ పేరుతో కొన్ని సంవత్సరాలు కాలేజ్ రన్ చేసిన తరువాత మహబూబ్ సొసైటీ ఆ లైసెన్స్ క్యాన్సల్ చేసుకొని లీగల్‌గా అతన్ని బయటకు పంపడం జరిగిందని తెలిపారు. అప్పుడు కూడా ఏదో కోర్టు ఆర్డర్ ఉందని చాలామందిని బౌన్సర్ పెట్టుకొని తమపై దాడి చేస్తే పోలీసులకు చేశామన్నారు. వారే ఎనమిది నెలల తరువాత మళ్ళీ మాకు కోర్టు ఆర్డర్ ఇచ్చిందని, మేము అందులో ఉద్యోగస్తులం అంటూ కొంత మందిని తీసుకొచ్చి కాలేజీలోకి రావడానికి ప్రయత్నిస్తే అడ్డుకొని పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. మహబూబ్ కాలేజ్ స్కూల్ సొసైటీ ఉందని, అది ప్రయివేట్ కాదని పేర్కొన్నారు. కానీ తమకు కోర్టు ఆర్డర్ ఉన్నా కాలేజీలోకి అనుమతి ఇవ్వడం లేదంటూ కేవీకే రావు మనుషులు ఆరోపించారు.

## అర్హులందరికీ సన్న బియ్యం అందేవిధంగా చర్యలు చేపట్టాలి

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** అర్హులైన వారందరికీ సన్న బియ్యం అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పౌరసరఫరా శాఖ ద్వారా లబ్ధిదారులందరికీ సన్నబియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటం స్వాగతిస్తున్నామన్నారు. మూడు నెలలకు సంబంధించి బియ్యం ఒకేసారి ఇవ్వాలని నిర్ణయించటంతో రేషన్ దుకాణాల వద్ద మహిళలు, వృద్ధులు ఉదయం ఆరు గంటల నుండే క్యూలో నిలబడి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా జరుగుతున్న సన్న బియ్యం పంపిణీని తీరును ప్రభుత్వం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రస్టేషన్‌లో విహెచ్‌పై ఎడ్ల సుధాకర్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు

**-మాజీ కార్పొరేటర్ నారాయణస్వామి**



పిసిసి నేతలు లక్ష్మణ్‌యాదవ్,శంభుల శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి హైడ్రా అభివృద్ధి చేస్తున్న బతుకమ్మకుంట మ్యాప్‌తో మీడియాతో మాట్లాడుతున్న నారాయణస్వామి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:**
సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు పార్కు స్థలాన్ని కబ్జా చేశారంటూ బిఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బాగ్అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ పి.నారాయణస్వామి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బతుకమ్మకుంటపై నకిలీ పత్రాలను సృష్టించి కబ్జాచేయాలని ప్రయత్నిస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డే భూకబ్జాదారుడని ఆరోపించారు. బతుకమ్మకుంటతో ఆయన పరువు, పరపతి, డబ్బు పోగొట్టుకుని ఫ్రస్టేషన్‌లో ఉండి వి.హనుమంతరావుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. 18ఏళ్ల రాజ్యసభ సభ్యుడుగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినా ఆయన అంబర్‌పేటలో 200 గజాల ఇంట్లో నివసిస్తున్నాడు. కబ్జాదారుడైతే గచ్చిబౌలి. జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో వెయ్యి గజాల్లో విలాసవంతమైన భవనంలో ఉండేవారన్నారు. భాగ్యలక్ష్మి హౌసింగ్ సొసైటీ పార్కు స్థలాన్ని కబ్జాచేసినట్లు ఆరోపిస్తున్నావు. ఆధారాలు ఉంటే ఫిర్యాదు చేసుకోవచ్చని హితవు పలికారు. బతుకమ్మకుంట స్థలం సయ్యద్ ఆజాంకు చెందిన దానిని ప్రభుత్వం సీలింగ్ ల్యాండ్‌గా గుర్తించి కుంటగా ప్రకటించిందన్నారు. ఈ స్థలంపై ఎడ్ల సుధాకర్‌రెడ్డి సయ్యద్ ఆజాం వద్ద అగ్రిమెంటు చేసుకున్నట్లు చెబుతూ తనదని చెప్పడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. బతుకమ్మకుంటపై నకిలీ పత్రాలు సృష్టించి అందర్ని తప్పుదోవ పట్టిస్తున్న ఆయన్ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి కోరనున్నట్లు తెలిపారు. బతుకమ్మకుంటకు పూర్వవైభవం తీసుకురావాలని సిఎం రేవంత్‌రెడ్డి 8కోట్ల నిధులతో హైడ్రాకు అప్పగించిందని, వచ్చే బతుకమ్మ వేడుకలలోగా బతుకమ్మకుంట పనులు పూర్తికానున్నాయని నారాయణస్వామి పేర్కొన్నారు.

## బోర్‌వెల్, డ్రైనేజీ పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



స్థానికులతో కలిసి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**నిజాంపేట్, జూన్ 6, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవగాంధీనగర్‌లో ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ లో నీటి సమస్య, రాజీవ్ గాంధీనగర్‌లో డ్రైనేజీ సమస్యలతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బస్తి వాసులు గత నెల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. హన్మంత్‌రెడ్డి వెంటనే స్పందించిన సదురు కమిషనేర్‌తో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా బోరెవెల్, డ్రైనేజీ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం బోరెవెల్, డ్రైనేజీ పనులకు స్థానికులతో కలిసి కొలన్ హన్మంత్ రెడ్డి పనులను ప్రారంభించారు. తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించినందుకు గాను బస్తి వాసులు కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి రాజు, శ్రీనివాస్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల విష్ణు, సన్నీ, విజయ్, అలీ, ఫరీద్, మొహమ్మద్ మాజీబ్, మొహమ్మద్ షకీల్, సురేష్, భూమి రాజ్, ఎర్రోళ్ల యేసు, శంషుద్దీన్, పవన్, శివ, నిరంజన్, మూలాన, ఎండి పరమేష్, టీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శుక్రవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నులపండువగా సాగింది. ఉదయం మండప పున: పూజలు, కళా హోమాలు, స్పర్శ హోమాలు, అంగ హోమాలు పూర్తి చేసుకున్న అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శుభముహూర్తంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, పురస్కరించుకుని గురువారం వేదపారాయణ, మండప పున: పూజలు, అమ్మవారి విగ్రహం ఊరేగింపు, చండీహోమం, గోదృష్టి, నేత్రోన్మేలనము, మహాకుంభం, అమ్మవారి దర్శనం, మండప ఉద్వాసన, వేదాశీర్వచనం, పండితులకు సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పద్మజ, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అయోధ్య, బొల్ల మహేందర్, గ్రంథాలయ అధికారులు వెంకటేశ్వర రెడ్డి, అవినాష్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం" అంశంపై అవగాహన సదస్సు



బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజీ ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం" అంశంపై రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం" అంశంపై రెండు రోజుల అవగాహన సదస్సు జరిగింది. ఇందులో భాగంగా స్థిరత్వాన్ని ప్రోత్సహించడం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా, కళాశాల ప్రాంగణం నుండి బాగ్‌లింగంపల్లి లంబాడితండ వరకు పర్యావరణ అవగాహన ర్యాలీని నిర్వహించింది. దీంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో పాటు అంతర్‌కళాశాల పోస్టర్ తయారీ పోటీలో నగరంలోని వివిధ కళాశాలల నుండి ఆరు జట్లు పాల్గొన్నాయి. పర్యావరణ అవగాహన ర్యాలీ, మొక్కల పెంపకం డ్రైవ్ అంతర్‌కళాశాల పోస్టర్ తయారీ పోటీ జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యా సంస్థల సిఇఒ ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణు ప్రియ, ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. వంటి ప్రముఖులతో మొక్కలు నాటడం కూడా జరిగింది.

## గౌలిపుర డివిజన్ అభివృద్ధికి కృషి

**-కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ**



సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎ.భాగ్యలక్ష్మీ,బిజెపి నాయకులు బి.రమేష్ యాదవ్,అశోక్ తదితరులు

**చార్మినార్,జూన్ 6 ప్రభాతవార్త :** పాతబస్తీ గౌలిపుర డివిజన్ పరిధిలోని లాల్ దర్వాజ జగదీష్ మందిరం ప్రాంతంలో కొత్తగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం గౌలిపుర డివిజనన కార్పొరేటర్ ఎ.భాగ్యలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌలిపుర డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. సీనియర్ బిజెపి నాయకులు బి.రమేష్ యాదవ్, సాకేత్, అశోక్, శ్రీధర్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుందరయ్య విజ్ఞానకేంద్రానికి మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ.రమణ రాక

**చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:** భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ 8న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా యూపీఎస్సీ సివిల్స్‌లో విజయం సాధించిన 20 మందికి ర్యాంకర్లకు సత్కరిస్తారని కృష్ణ ప్రదీప్ ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ అధినేత కృష్ణప్రదీప్ వివరించారు. శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని అకాడమి ఆవరణలో ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను డైరెక్టర్ భవానీ శంకర్, సీనియర్ ఫ్యాకల్టీ గణేష్‌తో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్. విద్యాసాగరరావు, తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ మహేష్ భగవత్ తదితరులు పాల్గొంటారని వివరించారు. అనంతరం యూపీఎస్సీ సివిల్స్ 2024 ర్యాంకర్లతో ముఖా ముఖి కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమం ద్వారా సివిల్స్ ర్యాంకర్లు తమ అనుభవాలను సివిల్స్ ప్రిపేరయ్యే అభ్యర్థులకు అందించనున్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిపేరయ్యే అభ్యర్థులు ఇలాంటి గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తరగతుల ద్వారా అందిస్తామన్నారు. తమ అకాడమీ స్థాపించి 21 సంవవత్సరాలు అయిన సందర్భంగా మహిళా అభ్యర్థులను ప్రోత్సహించాలనే బలమైన సంకల్పంతో సూపర్ 50 ఫిమేల్ ఫ్రీ రెసిడెన్షియల్ మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని ఉచితంగా అందిస్తామన్నారు.

## రేణుకా ఎల్లమ్మ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో కార్పొరేటర్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**
గాంధీనగర్ డివిజన్ లోని సబర్మతి నగర్ బస్తీలో శుక్రవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, బీజేపీ నేతలు హాజరైయ్యారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అతిథులను సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేష్, ధనరాజ్, ఆనంద్ రావు, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, ప్రశాంత్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ గంటా నర్సింగ్ రావు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్, లక్ష్మణ్, జగన్, డి.కుమార్, జి వై గిరి, చందు, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

## సోదరి పెళ్లి కోసం దాచిన నగలను దోచిన సోదరుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు

**ముషీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** సొంత సోదరి వివాహం కోసం తల్లి దాచిన నగలను దోచుకుపోయిన సోదరుడిని ముషీరాబాద్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు వివరాలు వెల్లడించారు. భోలక్‌పూర్‌లో నివసించే రుక్సానా బేగం (40) కాశిశ్ ఫంక్షన్ హాల్‌లో లేబర్‌గా పనిచేస్తోంది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమార్తెకు, పెద్ద కుమారుడికి పెళ్లి చేసింది. ఇటీవల చిన్న కుమార్తెకు వివాహం నిశ్చయం కావటంతో పెళ్లి నిమిత్తం 3.2 తులాల బంగారు ఆభరణాలు, దాదాపు 800 గ్రాముల వెండి వస్తువులు, ఐదు వేల రూపాయల డబ్బు ఒక బాక్స్‌లో పెట్టి అలమరాలో దాచింది. ఈనెల 3వ తేదీ ఇంటి మేడ మీద బట్టలు ఆరేసేందుకు వెళ్లిన రుక్సానాకు ఒక వెండి రింగు పడి ఉండటం కనిపించింది. అది తాను దాచిన బాక్స్‌లో రింగు కావటంతో అనుమానం వచ్చి బాక్స్ తీసి చూడగా అందులో ఉండాల్సిన ఆభరణాలు, డబ్బు ఏమీ కనిపించలేదు. నగల గురించి ఇంట్లో వారిని అడిగితే ఎవరూ తమకు తెలియదని చెప్పటంతో బాక్స్‌లో ఉండాల్సిన నగలను, డబ్బును ఎవరో దోచుకుపోయారని భావించిన ఆమె ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ముషీరాబాద్ పోలీసులు విచారణ చేపట్టి, రుక్సానా బేగం చిన్న కుమారుడు మహ్మద్ అల్‌తాఫ్ (22) నగలను, డబ్బును దొంగిలించి, అతని స్నేహితుడైన మహ్మద్ గౌస్ (29) కు ఇచ్చినట్లు గుర్తించారు. అల్‌తాఫ్‌ను, గౌస్‌ను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 30 గ్రాముల బంగారు ఆభరణాలను, వెండి వస్తువులను, ఐదు వేల రూపాయల నగదు, మొత్తం 2,80,000 రూపాయల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. దొంగతనం జరిగిన రెండు రోజుల్లోనే చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేసి, కేసును ఛేధించిన ముషీరాబాద్ సీఐ రాంబాబును, క్రైం ఇన్‌స్పెక్టర్ మహ్మద్ నదీమ్ హుస్సేన్, ఎస్ఐ వై.చలపతి రెడ్డి, ఇతర క్రైం సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## వివాహిత మహిళకు వేధింపులు

**-బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడు**
**-ఫోటోలు,వీడియోలు కుటుంబసభ్యులకు పంపుతానంటూ డబ్బు వసూలు**
**-బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**బేగంపేట జూన్ 6,ప్రభాతవార్త**
తాను డెలివరీబాయ్‌నంటూ ఓ వివాహితను పరిచయం చేసుకుని ఆమెకు పలుమార్లు ఫోన్ చేసిన ఓ వ్యక్తి ఆమెను బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అంతటితో ఆగని ఆ ప్రబుద్ధుడు ఆమె ఫోటోలు,వీడియోలను మీ కుటుంబ సభ్యులకు పంపుతానంటూ బెదిరించి డబ్బులు దండుకున్న ఘటన పై బాధితురాలు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితునిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట ప్రాంతానికి చెందిన ఓ వివాహిత మహిళ(37)కు 2013వ సంవత్సరంలో వివాహమైంది. భర్తతో కల్సి ఆమె మహారాష్ట్రలో నివాసం ఉంటుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒకుమారుడు ఉన్నారు. అయితే భర్తతో మనస్పర్థలు రావడంతో 5నెలల క్రితం బేగంపేట లోని తన పుట్టింటికి వచ్చింది. జనవరి నెలలో నిజాముద్దీన్ అనే వ్యక్తి మహిళకు ఫోన్ చేసి తాను డెలివరీ బాయ్‌నంటూ చెప్పాడు. అయితే మహిళ తాను ఎలాంటి ఆర్డర్ చేయలేదంటూ ఫోన్ పెట్టేసింది. అప్పటి నుంచి నిజాముద్దీన్ తరచూ మహిళకు ఫోన్ చేస్తూ మెసేజ్‌లు పంపుతూ బయటకు రావాలంటూ వత్తిడి చేయసాగాడు. అతని వేధింపులు తట్టుకోలేక బాధితురాలు ఒక రోజు నగరంలోని పబ్లిక్ గార్డెన్స్‌లో అతన్ని కల్సింది. భర్తతో గొడవ పడటం, నిన్ను అతను కొడుతున్నాడు కాబట్టి అతనికి విడాకులిస్తే నేను పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. విడాకుల కోసం దరఖాస్తు చేసేందుకు ఆమె నుంచి ఆధార్ కార్డు తీసుకున్నాడు. విడాకుల విషయం లాయర్‌తో మాట్లాడేందుకు గుడిమల్కాపూర్ సమీపంలోని ఒక హోటల్‌కు తీసుకొని పోయాడు. హోటల్‌లో బాధితురాలికి మత్తు కలిపిన జ్యూస్ ఇచ్చాడు. జ్యూస్ తాగిన తరువాత బాధితురాలు స్పృహ కోల్పోయింది. దీంతో ఆమెపై అత్యాచారం చేసాడు. అదే సమయంలో ఫోటోలు, వీడియోలు కూడా తీసాడు. తరువాత లాయర్ రాలేదని ఆమెను పంపించివేశాడు. కొన్ని రోజుల తర్వాత మళ్లీ ఫోన్ చేసి తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని లేకుంటే ఫోటోలు, వీడియోలు మీ కుటుంబసభ్యులకు పంపుతానంటూ బెదిరించాడు. భయందోళనకు గురైన మహిళ ఏప్రిల్ నెలలో లక్ష రూపాయలు నిందితునికి అందజేసింది. మళ్లీ కొన్ని రోజులకు ఫోన్ చేసి తనతో శారీరకంగా కలవాలని, లేకుంటే ఫోటోలు, వీడియోలు అందరికీ పంపుతానంటూ హెచ్చరించాడు. ఆమె అంగీకరించలేదు. ఒక రోజు ఆమె తన స్నేహితురాలితో కల్సి వస్తుండగా బాధితురాలిని బలవంతంగా కారులో తీసుకెళ్లాడు. ఒక హోటల్ కి తీసుకు పోయి బెదిరించి మరో మారు అత్యాచారం చేసాడు. దీంతో బాధితురాలు గురువారం బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడు నిజాముద్దీన్‌పై కేసు నమోదు చేసిన బేగంపేట పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతం గుడిమల్కాపూర్ కావడంతో గుడిమల్కాపూర్ స్టేషన్‌కు కేసును బదిలీ చేసారు.

## ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**- బండ్లగూడ కమిషనర్ శరత్‌చంద్ర**



బండ్లగూడ కార్పోరేషన్‌లోని పిఅండ్‌టీ కాలనీలో వ్యర్థ పదార్థాలు వేసేందుకు కవర్లు పంపిణీ చేస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, జూన్ 6 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని పిఅండ్‌టీ కాలనీలో ముస్లీం సోదరులకు వ్యర్థ పదార్థాలు వేసేందుకు చెత్త కవర్లను కమీషనర్ శరత్‌చంద్ర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీంలు జరుపుకునే ముఖ్యమైన పండగలలో బక్రీద్ ఒకటని తెలిపారు. ఈ పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున జంతుబలి చేయడం జరుగుతుందని, ఆ జంతుబలి తరువాత ఏర్పడే వ్యర్థాలను రోడ్ల పక్కన వేయకుండా కవర్లలో వేసి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించామన్నారు. ఈ వ్యర్థాలు రోడ్ల పక్కల వేస్తే అవి కుళ్లి దుర్వాసను వెదజల్లుతాయని, దీంతో ప్రజలకు అజీర్తి, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బక్రీద్‌ను అందరూ భక్తి,శ్రద్దలతో జరుపుకోవాలని, మానవాళికి మంచి జరిగేలా ఆశీర్వదించాలని ఆ దేవుడిని వేడుకోవాలని కమీషనర్ శరత్‌చంద్ర సూచించారు. మసీదులు, ముస్లీంలు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు బండ్లగూడ కార్పోరేషన్ కమీషనర్, సిబ్బంది వచ్చి చెత్త వేసే కవర్లు పంపిణీ చేయడం పట్ల ముస్లీం నాయకులు, ప్రజలు ఆనందంను వ్యక్తం చేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, జూన్ 6 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి అందే విధంగా సహకరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్వాల్, మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే సహాయ నిధి చెక్కులను అందించారు. ఆరోగ్య పరమైన ఇబ్బందులుతో సతమతమయ్యే వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇదే విధంగా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నేతలు డోలి రమేష్, అనీల్ కిషోర్, పరమేష్, పవన్, ప్రశాంత్ రెడ్డి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఆలయం పున నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**అల్వాల్, జూన్ 6 ప్రభాతవార్త:** మచ్చబొల్లారం మార్కెట్‌లోని గణేష్ ఆలయ అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ కమిటీ, భక్తులు అవసరాలు మేరకు అదనపు గదులు నిర్మాణం జరగనున్నది. శుక్రవారం ఆయా పనులను మైనంపల్లి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న అగ్నివీర్‌లు



పాసింగ్ అవుట్ పరడ్‌లో అగ్నివీర్‌లు

**అల్వాల్, జూన్ 6 ప్రభాతార్త:** నగరంలోని మెహిదీపట్నం అర్టిలరీ సెంటర్‌లో ఐదవ బ్యాచ్‌కు చెందిన అగ్నివీర్‌లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఆపరేషన్ సింధూర్‌లో యువ అగ్నివీర్‌లు తమ పరాక్రమాన్ని ప్రదర్శించిన నేపథ్యంలో సైనిక దళాలలో వీరి పాత్ర ప్రధానమైనదిగా మారింది. అర్టిలరీ సెంటర్‌లోని పలానీ పరడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సెంటర్ కమాండెంట్ బ్రిగేడియర్ రాహుల్ తపియాల్ యువ సైనికులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పాటు పడే అవకాశం దక్కినందుకు గర్వించాలని పేర్కొన్నారు. సవాళ్ళను ధైర్యంగా స్వీకరించాలని మనోబలంతో పని చేయాలని ఆయన కోరారు. అగ్నివీర్‌లుగా శిక్షణ పొందిన వీరు పూర్తి స్థాయి సైనికులుగా దేశంలో నెలకుని ఉన్న సైనిక విభాగాలులో విధులులో చేరున్నారు.

## గాంధీ ఆస్పత్రిలో అభయ సపోర్ట్ సెంటర్ ప్రారంభం



అభయ కరపత్రం ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ రాజకుమారి తదితరులు

**సికింద్రాబాద్, జూన్ 6 ప్రభాతవార్తః**
గాంధీ హాస్పిటల్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో సహాయం కోసం ఎదురు చూస్తున్న మహిళల కోసం అభయ సపోర్ట్ సెంటర్‌ను గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే మహిళలకు అవసరమైన సేవలు అందించాలని సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యం ఓలు డాక్టర్ సుధార్ సింగ్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ యోగి ప్రొఫెసర్ డాక్టర్ రాధా, ప్రొఫెసర్ డాక్టర్ అజయ్ మోహన్, సత్యవతి, అర్చనా రావు, మంజుల, పద్మ, మాధవి, శాంతి ప్రియ, లలిత, లక్ష్మీ, మీనా, సోనీ, కిన్నెర పాల్గొన్నారు.

## నాలా పూడికతీత పనులు పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



**అత్తాపూర్ జూన్6,ప్రభాతవార్త :** రాబోయే వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాలా పూడికతీత పనులు వేగవంతంగా చేస్తున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిలోని ఊర చెరువు కచ్చ నాలలో జరుగుతున్న పుడికతీత పనులను ఎఈ వేణుగోపాల్ ,వర్క్ ఇన్స్పెక్టర్‌తో కలిసి డీప్యూటీ కమిషనర్ రవి కుమార్ పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల పుడికతీత పనులు వేగవంతంగా చేయాలని ఇంజనీర్ సిబ్బందికి సూచించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



సన్మానించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అనురాధ తదితరులు

**హుడా కాంప్లెక్స్, జూన్ 6 , ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సరూర్నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అనురాధ ఘనంగా సన్మానించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే అత్యుత్తమ నైపుణ్యత గల ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ప్రభుత్వం కూడా విద్య పై దృష్టి సారించడం వల్ల అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని అన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 979 మార్కులు సాధించిన మదియా తహసీన్ ను , 950 మార్క్ లు సాధించిన పి. దార్తీ లను సన్మానించారు. ప్రభుత్వ కళాశాలలో బోధన బాగుంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ కళాశాలలోని చేర్పించాలని కోరారు. ప్రతి విద్యార్థి పట్ల అత్యుత్తమ శ్రద్ధ కనబరుస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ కనపరుస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యావని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు రామకృష్ణ, చంద్రయ్య, మేరీ ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**-జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర రావు**



గర్భిణీ స్త్రీ లను ఆశీర్వదిస్తున్న వేంకటేశ్వర రావు

**హుడా కాంప్లెక్స్, జూన్ 6, ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా, చురుకుగా ఉంటారని రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సరూర్ నగర్ లోని పిహెచ్సిలో కరుణోదయ సొసైటీ ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 55 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతము కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలింతలు రక్తహీనతకు గురవుతుంటారని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పేద మధ్యతరగతి గర్భిణీలకు కరుణోదయ సొసైటీ ఎన్జీవో శ్రీమంతం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతినెల తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన, డాక్టర్ పూర్ణిమ, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉజాలేష ఈద్గాను పరిశీలించిన ఎమ్మెల్యే బలాల



ఉజలేష ఈద్గాలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్ పేట ,జూన్ 6, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగను పురస్కరించుకుని అక్బర్ బాగ్ లోని ఉజాలేష ఈద్గాను మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీ నాజుద్దీన్ , ఎం హెచ్ ఓ రుద్ర శ్రీనివాస్, ఏఇలు వెంకన్న, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున కాలనీలో సిసి రోడ్డు ప్రారంభం



నాగార్జున కాలనీలో సి.సి.రోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాగుల

**వనస్థలిపురం జూన్.6,ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సి.సి.రోడ్డు ను స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. వనస్థలిపురం డివిజన్ లో వివిధ కాలనీలలో కోట్లాది రూపాయల తో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు జరుగుతుండటం తో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి. ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్,కాలనీవాసులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి యోగా శిక్షణ

**ఎల్.బి.నగర్ జూన్ 6 ప్రభాతవార్త:** ప్రతిరోజు యోగా ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు అని ప్రముఖ యోగ గురువు ఇస్మాయిల్ గురూజీ పేర్కొన్నారు. సరూర్ నగర్ లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్లో ఈనెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పది రోజులపాటు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం సాయంత్రం రెండు పూటలా యోగశిక్షణ జరుగుతుందని, వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయమాలు, ధ్యానం, సూర్య నమస్కారాలు తదితర అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సరూర్‌నగర్ స్టేడియంలో క్రీడాకారులకు అదనపు సౌకర్యాల కల్పనకు కృషి

**-క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది**

**-సమ్మర్ కోచింగ్ ముగింపు వేడుకలలో మధుయాష్కీ గౌడ్**



క్రీడాకారులతో మధుయాష్కి గౌడ్

**హుడా కాంప్లెక్స్, జూన్ 6, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ స్టేడియంలో క్రీడాకారులకు అదనపు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వంతో మాట్లాడుతాను అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ అన్నారు. శుక్రవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని వివరించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని వివరించారు. సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో అదనపు సదుపాయాలు కల్పనకు ఏం చేస్తానని ముఖ్యమంత్రి , జిల్లా కలెక్టర్ తోనూ మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కోచ్ ల కొరత ఉందని.. రిటైర్డ్ అయిన వాళ్ళ స్థానంలో కొత్త వారిని నియమించే విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు. సరూర్నగర్ స్టేడియంలో జిమ్ పరికరాల ఏర్పాటు ,యోగా శిక్షకులను ఏర్పాటు చేయిస్తామన్నారు. పది రోజుల్లో స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. స్టేడియం చుట్టూ ప్రహరీ నిర్మించే విషయంపై మెట్రో ఎండి ఎన్. వి. ఎస్. రెడ్డి మధుయాష్కీ ఈ సందర్భంగా మాట్లాడారు. మధ్యంతరంగా ఆగిపోయిన ప్రహరీని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించగా ఎండి కూడా అనుకూలంగా స్పందించి వారి అధికారులను పంపిస్తానని పేర్కొనడం జరిగింది. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్ ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, బాడ్మింటన్, బాక్సింగ్, స్కేటింగ్ తదితర క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తో కలిసి మధు యాష్కీ మెడల్స్ ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి , కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు దంతి వినోద్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ జె.రాజశేఖర్ రెడ్డి , కోచ్ లు ఎం.వి ఫణి కిషోర్, స్వర్ణలత, రవీందర్, సైదులు, సాయి రెడ్డి, సమీరా బేగం, రమాదేవి, మార్కెట్ కమిటీ దాము మహేందర్ యాదవ్, శ్రావణ్ గుప్తా పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహా కుంభాభిషేకం పూజ కార్యక్రమాలు



దేవాలయంలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్ చేగురి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, గంగా బాలాజీ, తల్లం శ్రీకాంత్ తదితరులు

**మలక్ పేట ,జూన్ 6, ప్రభాతవార్త:** మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లో ని శ్రీ శ్రీ శ్రీ గరుడ అభయ ఆంజనేయస్వామి, లక్ష్మీ గణపతి సహిత శ్రీ భవానీ శంకర సహిత నవగ్రహ నాగదేవత దేవాలయంలో 6వ తేదీ శుక్రవారం మహా కుంభాభిషేకం ( సహస్ర ఘటాభిషేకం) తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ ఆధ్వర్యంలో మహాకుంభాబి షేకాం మొదటి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగురి వెంకటరమణ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం గోపూజ, వేద స్వస్తి , గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశన, దీక్ష దారాణ, రుత్విక్ గ్వరనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు యోగిని, క్షేత్రపాలక, రుద్ర, మన్యు, ప్రధానమంటప పూజలు, కలసస్థాపన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం అగ్ని మధునం, సహస్ర కలస (1008) స్థాపన, గణపతి, నవగ్రహ రుద్రాహవనం మన్యుసూక్త పారాయణం, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 7వ తేదీ శనివారం ఉదయం గురు ప్రార్థన, వేద స్వస్తి, మంటప ఆవాహిత పూజలు, మన్యు సూక్త 108 సార్లు హవనం, సహస్ర కలశ వరుణ పూజ (1008), సాయంత్రం 5 గంటలకు మంటప పూజలు, మన్యు , రుద్ర, గణపతి, నవగ్రహ, సూక్త పారాయణాలు , నీరాజనం, రాత్రి తీర్థ ప్రసాద వితరణ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో దేవాలయం నిర్మించి 33 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ మహా కుంభాభిషేకం, సహస్ర ఘటాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తూన్నమని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని చేగురి వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, ఉపాధ్యక్షులు దుగ్గ జగదీష్ కుమార్, మాదారం కృష్ణ, సభ్యులు గంగా బాలాజీ, విశ్వం, తల్లం శ్రీకాంత్, అనిల్ కుమార్, సి హెచ్ అనంతరెడ్డి, బట్కిరి విద్యానంద్ ,సత్య లింగం,నూక సంతోష్, గందే శ్రీధర్, ప్రమోద్, సురేష్, మైల రవికాంత్, వెంకటేష్, అజయ్ కుమార్, బి. సురేందర్, రజనీకాంత్, ఓం ట్రేడర్స్ కృష్ణ, దుగ్గ విజయ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వరా స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**-ఘనంగా 108 శత ఘటభిషేకం**

**-వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన దేవాలయం**



108 కలశాలతో భక్తులు

**నేరెడ్‌మెట్, జూన్ 6,ప్రభాతవార్త :** అత్యంత వైభవోపేతంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత నాలుగు రోజులుగా తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. తృతీయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానాచార్యులు ఊ. వే. ప్ర ధరూరి మురళీదరా చార్యులు, ప్రధాన అర్చకులు ఊ. వే. శ్రీహరా చార్యులు చేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు వేదమంత్రాలు, ప్రత్యేక పూజలతో ఉత్సవ వేడుకలు భక్తులను మహిమరపించేలా నిర్వహించారు..మొదటి రోజు విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యహవాచనం అంకురార్పణ, గరుడ ఆదివాసము, తీర్థ ప్రసాదలతో ఉత్సవ వేడుకలు మొదలయ్యాయి. రెండవ రోజు అఖండ దీపారాధన,యాగ శాల ప్రవేశం, ద్వార తోరణం, చతుష్టానార్చన, మూర్తి కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హావనం, సకల కార్యసిద్ధి కొరకు విశ్వక్సేన, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు మొదలయ్యాయి. నిత్యం వేలాది మంది భక్తులు దేవుని తీర్థప్రసాదాలు అందుకుని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ గుబ్బ మహేష్, అధ్యక్షులు ఇల్లందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యం సాని శ్రీనివాస్, ప్రాజెక్టు చైర్మన్ గుంత సాంబమూర్తి, కోశాధికారి అత్తిలి ప్రవీణ్, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారు. నిత్యం కల్యాణ వెంకటేశ్వర స్వామి వేద పండితులతో పూజలు అందుకుంటూ స్థానిక ప్రజలకు ఆశీస్సులు అందిస్తూ సైనిక్పురి వినోబా నగర్ లో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిత్యం భక్తులతో కిటకిట లాడుతుంది.

## సాలేహ్ బామ్ మృతి అందరికీ తీరని లోటు: సబితా ఇంద్రారెడ్డి



సాలేహ్ బామ్ అంతిమ యాత్రలో ఆయన కుమారుడు ఖైసర్ బామ్‌తో వెళ్తున్న స్వర్గీయ ఇంద్రారెడ్డి తనయుడు పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు, కొత్తపేట్ గ్రామ మాజీ సర్పంచ్ సాలేహ్ బామ్ మృతి ఆయన కుటుంబానికే కాకుండా ప్రజలకు, రాజకీయాలకతీతంగా అందరికీ తీరని లోటని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సాలేహ్ బామ్ కన్నుమూశారని తెలియడంతో ఆమె శుక్రవారం ఆమె కొత్తపేట్ గ్రామంలోని బామ్ నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భం గా ఆమె సాలేహ్ బామ్ భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుమారు డైన సీనియర్ మైనారిటీ నేత ఖైసర్ బామ్‌ను అదే విధంగా వారి కుటుంబ సభ్యులను, ముఖ్యంగా మహిళలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**సాలేబామ్‌కు తీగల కృష్ణారెడ్డి నివాళి**

పూర్వ సరూర్‌నగర్ మండలంలో సీనియర్ మైనారిటీ నాయకుడైన సాలేబామ్ మృతి పట్ల హైదరాబాద్ నగర మాజీ మేయర్, మాజీ హుడా చైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి విచారం వ్యక్తం చేశారు. కొత్తపేట్‌కు వచ్చిన ఆయన సాలేహ్‌బామ్‌కు నివాళులర్పించారు. అదే విధంగా నాటి సరూర్‌నగర్ జడ్పీటిసి సిల్వేరి సత్తయ్య, ఆనాటి నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, బడంగ్‌పేట్ మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డిలతో పాటు వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, సరూర్‌నగర్ మాజీ వైస్ ఎంపిపి అమర్‌బామ్, మాజీ ఎంపిటిసి సిల్వేరి శాంతయ్య, వంగేటి లక్ష్మారెడ్డి, బొర్ర మాధవరెడ్డిలతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సాలేహ్ బామ్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

**అంతిమ యాత్రలో పాల్గొన్న పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి**

కాగా సాలేహ్ బామ్ అంత్యక్రియలకు మాజీ మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి తనయుడు, యువ నేత పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి హాజరయ్యారు. సాలేహ్ బామ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన అనంతరం కొత్తపేట్ నుండి ప్రారంభమైన ఆయన అంతిమ యాత్రలో కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు వాలంటీర్లకు ప్రశంసా పత్రాల అందజేత



వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ బిక్షపతిచారి

**సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శుక్రవారం వేసవి శిబిరం వాలంటీర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్-ఎడిపి ఆధ్వర్యంలో ఈ వేసవిలో 45 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహించారు. అయితే క్యాంపు ముగిసిన నేపథ్యంలో శుక్రవారం మీర్‌పేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, ప్రథమ్ కో-ఆర్డినేటర్లు నాగ మల్లేశ్వరి, శ్రీనివాస్, వాలంటీర్లతో పాటు రేణుక తదితరులు పాల్గొన్నారు.

**సాయిబాబా దేవాలయంలో రేపు ఉచిత వైద్య శిబిరం**

**ఎల్.బి.నగర్ జూన్ 6 ప్రభాతవార్త:** దిల్‌సుఖ్‌నగర్ శ్రీషిరిడి సాయిబాబా దేవాలయంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వ హిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ బి.వి.శ్యామ్ కుమార్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో అనుభవం గల వైద్యులతో న్యూరాలజీ,న్యూరో సర్జరీ, ఫిజియోథెరపీ, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.

## ముస్లింలకు ప్లాస్టిక్ కవర్ల పంపిణీ



ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, జూన్ 6 ప్రభాతవార్త :** బక్రీద్ పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై ముస్లిం సోదరులకు పాలిథిన్ కవర్లను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు,మోతె శోభన్ రెడ్డి పంపిణీ తార్నాక లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై జంతు వ్యర్థాలను పరిసరాల్లో పారవేయకుండా పాలిథిన్ కవర్లలో పెట్టి రోజువారీగా చెత్త సేకరించే మున్సిపల్ సిబ్బంది కి అందజేయాలనీ, దీని ద్వారా ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీ.ఈ వెంకటేష్ , ఇతర శానిటేషన్ సిబ్బంది, స్థానిక ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

### నెహ్రూనగర్‌లో సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ పన్నాల



ప్రజల నుంచి స్థానిక సమస్యలపై వినతిపత్రాన్ని తీసుకుంటున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

**నాచారం, జూన్ 6 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని, నెహ్రూనగర్ కాలనీ వాసుల పిలుపు మేరకు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా జలమండలి డిజిఎం సతీష్, జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ డీఇ.రూపాతో కలిసి కాలనీలోని వివిధ బస్తీలల్లో పర్యటించారు.ముఖ్యంగా భూగర్భ డ్రైనేజి సమస్య, సీసీ రోడ్ల అభివృద్ధి, స్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులు, మహిళల కొరకు మహిళ భవన్ నిర్మాణం కొరకు స్థానికులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీ.ఆర్ ప్రవీణ్, నాగరం చంద్రశేఖర్, రామాంజనేయులు, రమణ, శ్రీనివాస్, మధన, నరేష్, సురేష్, మెండ రఘు, రాజు యాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, జవాన్ ప్రభాకర్, సూపర్‌వైజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిర్ధేశిత నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. వైశాలినగర్‌లో రూ.12.20లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించిన అనంతరంకార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ శిరీష, భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జంగం మధుకర్‌రెడ్డి, కాలనీ వాసులు చెన్న కిషన్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేష్, అచ్యుత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : కార్పొరేటర్



బడిబాటలో పాల్గొన్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. మూడుగుళ్ల వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఉపాధ్యాయ శిక్షణ పొందిన గురువులు ఉంటారని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

### పారిశుద్ధంపై ప్రత్యేక ఫోకస్ : కార్పొరేటర్




సానిటేషన్‌పై స్పెషల్ డ్రై నిర్వహిస్తున్న దృశ్యం

**నాచారం, జూన్ 6 ప్రభాతవార్త :** వర్షాకాల ముందస్తుగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో వన్‌డే వన్ వార్డు కార్యక్రమాన్ని కార్పొరేటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం, పారిశుద్ధంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ భరత్ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్లను మరియు ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను తరలించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్ రెడ్డి, బాకారం లక్ష్మణ్,తుమ్మల దేవి రెడ్డి,ఈగ ఆంజనేయులు,సల్లా ప్రభాకర్ రెడ్డి ,ఖాజా మోలానా,అన్వర్,కంచమిది శ్రీనివాస్, మహంకాళి రాజు,బకారం అరుణ్ ,రంగుల శేఖర్ పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**మల్కాజిగిరి జూన్6, ప్రభాతవార్త :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సలహా సూచనల మేరకు ఉత్తమ్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉత్తంనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు రాము యాదవ్ కు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన రాము యాదవ్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత ల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు విజయకుమార్, టిఎన్ సాయికుమార్, బెనర్జీ తదితరులున్నారు.

### భక్తిశ్రద్ధలతో శ్రీనల్లపోచమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన



ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**ఎల్.బి.నగర్ జూన్ 6 ప్రభాతవార్త:** కొత్తపేటలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రబుత్వం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తోట నర్సింహా యాదవ్,వైస్ ప్రెసిడెంట్ తోట కొమురయ్య యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోనున్న మహేశ్వరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తీసుకున్నారు. ఈ కార్యమ్రంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ సిద్దాల అంజయ్య, మాజీ వార్డు మెంబర్ సిద్దాల పెద్ద బీరప్ప, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, మహిళాధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత బాలరాజ్, సీనియర్ నాయకురాలు పాలపర్తి విజయలక్ష్మి, పార్టీ నాయకులు సిరూర్ బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు సహదేవ్, అర్జున్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరం




పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయిస్తున్న కమీషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కమీషనర్ సరస్వతి పర్యవేక్షణలో బడంగ్‌పేట్‌లోని లైబ్రరీ భవనం వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కు సంబంధించిన పారిశుధ్య కార్మికులతో పాటు పలువురికి వైద్య పరీక్షలను నిర్వహించారు. అంతకు ముందు వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఐదవ రోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్ సుందర్, డిఇఇ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్‌రెడ్డి, మేనేజర్ బొమ్మ నాగేశ్వర్‌రావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి, పర్యావరణ ఇంజనీర్ మౌనిక, వార్డు అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రేమేందర్ రెడ్డి

**ఎల్.బి.నగర్ జూన్ 6 ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గురించి ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనకు గుర్తుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాయకత్వం వహించిన నేతలు, కార్యకర్తలు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రజాసేవ, పారదర్శక పాలనలో కొత్త ఒరవడిని ఏర్పరచిందన్నారు.పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై జిల్లాస్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది.మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందనీ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రబారి సుభాష్ చందర్ జీ, రంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేట్ జంగారెడ్డి, శ్యామల, సుందర్ నారాయణ, ఐలయ్య, మంగ శ్రీకాంత్, అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా కమిటీల కన్వీనర్లు ,కో కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.